# పాఠశాల విద్యకై జాతీయ పాఠ్యాంశ చట్రం

## ప్రధాన లక్షణాలు మరియు సారాంశం

జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణాసంస్థ

నవంబరు 2000
కార్తీకం 1992
పి.డి. 3 టి.జి.ఆర్

జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణా సంస్థ ౨౦౦౦

తెలుగు అనువాదకుడు :
డా. పి. ఆర్. హరినాథ్
తెలుగు లెక్చరర్
ఆర్.ఐ.ఇ. మానసగంగోత్రి
మైసూరు 570 006.

ముద్రణ విభాగం, కార్యదర్శి, జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణా సంస్థ, శ్రీ అరవింద్ మార్గ్, న్యూఢిల్లీ ౧౧౦ ౦౧౬, వారిచే ముద్రితం.

# ప్రధాన లక్షణాలు

విద్యారంగంలో - ముఖ్యంగా పాఠశాల విద్యకు సంబంధించి కార్యక్రమాలను విధానాలను ఏర్పరచడానికి భారత ప్రభుత్వానికి జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణా సంస్థ సలహాలను అందించి వాటిని అమలు చేయడానికి సహాయపడవలసి వుంది. ఆ మేరకు దాదాపుగా ప్రతి దశాబ్ద విరామం తరువాత ఒక జాతీయ పాఠ్యాంశ చట్రాన్ని (National Curriculum Frame Work) పాఠశాల విద్యకోసం తయారు చేస్తూ, ముఖ్య సంబంధితాంశాలను, వివాదాంశాలను గురించి దేశానికి విన్నవించు కోవడానికి స్థూల మార్గ దర్శక సూత్రాలను తయారు చేస్తుంది. తర్వాత రాష్ట్రాలు తమ వివరణాత్మక పాఠ్యాంశాలను, పాఠ్య ప్రణాళికలను (Syllabi) పాఠ్యాంశ సామగ్రిని అభివృద్ధి పరచు కోవడానికి ఈ పాఠ్య విషయ మార్గ దర్శక సూత్రాలను తమకు అనుకూలింప చేసుకుంటాయి. లేదా అంగీకరిస్తాయి.

ప్రస్తుత పాఠ్యాంశ చట్రం పూర్వ ప్రాథమిక విద్యాస్థాయినుండి ఉన్నత సెకండరీ విద్యాస్థాయిదాకా పాఠశాల విద్యలోని అన్నిస్థాయిలను తాకుతుంది. జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణా సంస్థ (NCERT) వివిధ స్థాయిలలో విస్తృతంగా మరియు ఏకాగ్రతతో కూడిన సంప్రదింపులను వాదోపవాదాలను జరిపి ఒక చర్చా పత్రాన్ని సమర్పించింది. దాని ద్వారా ప్రతిపాదింప బడిన బహిరంగ ప్రజాస్వామిక జాతీయ చర్చలను వాద వివాదాలను ఆధారంగా చేసుకుని ఈ చట్రం రూపొందించ బడింది. ప్రస్తుత పాఠ్యాంశ చట్ర వికాసానికి భారతీయ సమాజంలోని దాదాపు అన్ని వర్గాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తోడ్పాటు నందించాయి. ప్రముఖ విద్యావేత్తలు, నిపుణులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షకులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాల విద్యా మండలులు, రాష్ట్రప్రభుత్వాలు, సమాజం -తో సహా అన్నీ వీటిలో వున్నాయి.

ఈ జాతీయ పాఠ్యాంశ చట్రం సామాజిక మరియు శిక్షణా సంబంధమైన ఎన్నో క్రొత్త మార్పులకు ప్రతిస్పందిస్తూనే 1981 లో తయారు చేయబడి, 1992 లో సవరించబడిన జాతీయ విద్యా విధానం యొక్క విస్తృత ప్రమాణాలకు లోబడివుంది. ఈ క్రొత్త చట్రానికి పునాదులు వేసే కొన్ని నూతనాంశాలు :-

* ఔచిత్యం, సమానత్వం, ఔన్నత్యం మూలస్తంభాలుగా ఒక సమన్వయాత్మక సమాజాన్ని స్థాపించటం.
* దేశీయ పరిజ్ఞానాన్ని సమైక్య పరచటం, అంతేకాక ప్రపంచ నాగరికతలకు భారత దేశం ఎలా ఉపబలకమైందో గుర్తించటం.
* భారతీయుడిగా వుండట మన్నది ఒక గర్వపడాల్సిన హోదా అన్న స్ఫురణను, దేశభక్తినీ, జాతీయతా భావాన్నీ, వసుధైవ కుటుంబకమనే స్ఫూర్తితో పెంచి పోషించటం.
* ప్రాథమిక విద్యను సార్వజనీనం చేయడం మరియు విద్యను జీవన సామర్థ్యాలతో ముడి వేయడం.
* పాఠశాల విద్యలోని అన్ని స్థాయిల్లోనూ విలువలను పెంపొందించటం
* సమాచార, ప్రసార సాంకేతిక విజ్ఞానం మరియు ప్రపంచీకరణల గురించిన సవాళ్లను ఎదుర్కోవటం.
* పాఠ్య విషయ భారాన్ని తగ్గించటం.
* సంస్కృతిని స్పష్టపరిచే శిక్షణావిధానాన్ని ఉపయోగించటం
* పిల్లలను జ్ఞానాన్ని రూపొందించే వారిగా చూడటం.
* తెలుసుకోదగిన అంశం, భావావేశం మరియు తెలుసుకునే ప్రయత్నం మధ్యగల పరస్పర సంబంధాన్ని గుర్తించటం.
* పాఠ్యాంశ వికాసానికి మరియు అమలు పరచటానికి ఉపాధ్యాయులను శక్తివంతులుగా చేయటం
* పాఠ్యాంశ వికాస విధానాన్ని సమన్వయాత్మకంగా వికేంద్రీ కరించటం.

పాఠశాల విద్యలోని వివిధ స్థాయిలలో గుణాత్మక అభివృద్ధికోసం శిఫార్సు చేయబడిన వాటిలో ప్రధానమైనవి కొన్ని:-

* ప్రాథమిక పూర్వ విద్యను దేశంలోని పిల్లలందరికీ లభించేటట్లు చేసి మరియు ఈ స్థాయిలో నియత బోధనను, వివిధ పాఠ్య విషయాలను పరీక్షించడానిని నిషేధించాలి
* ప్రాథమిక స్థాయిలోని తొలిరెండేళ్లలోను పరిసరాల విద్యను భాషలతో, గణితంతో మరియు ఇతర కార్యకలాపాలతో సమైక్య పరచాలి.
* కళావిద్య, ఆరోగ్య మరియు వ్యాయామ విద్య, వృత్తి విద్యలను 'ఆరోగ్యకర ఫలప్రద జీవనకళతో' ప్రాథమిక స్థాయిలో సమన్వయ పరచాలి.
* మతాల గురించి, అన్ని మతాల యొక్క మౌలిక విలువల గురించి పాఠశాలలో అన్ని స్థాయిలలోనూ తెలియచెప్పే విద్యను ఉంచాలి.
* శాస్త్ర సాంకేతిక శిక్షణను సెకండరీ స్థాయిదాకా సమన్వయ పరచాలి.
* సెకండరీ స్థాయిదాకా గణిత శాస్త్రాన్ని జీవితానికి దగ్గరగా తీసుకు రావటం, ప్రస్తుత శాస్త్ర ప్రయోగ శాలల్లో ప్రయోగాత్మక గణితానికి ఒక స్థానాన్ని కల్పించటం జరగాలి.
* సెకండరీ స్థాయిదాకా సామాజిక శాస్త్ర బోధనలో సమన్వయాత్మక విషయ విధానాన్ని అనుసరించాలి.
* త్రిభాషా సూత్రానికి మౌలికంగా కట్టుబడి హిందీ భాషను అధికార భాషగాను, సంస్కృతభాషను దేశపు సంస్కృతీ సంప్రదాయ జ్ఞానాన్ని ఇచ్చే భాషగాను గుర్తించి ప్రాముఖ్యత నివ్వాలి.
* సెకండరీ స్థాయిలోను ఉన్నత సెకండరీ స్థాయిలోను షాణ్మాసిక (సెమిస్టర్) విధానానికి ప్రాముఖ్యత నిచ్చి అమలు చేయాలి
* ఉన్నత సెకండరీ స్థాయిలోని కోర్సులలో కావల్సిన విషయాన్ని ఎంచుకోవడానికి విస్తృత స్వేచ్ఛ నివ్వాలి.
* ఉన్నత సెకండరీ స్థాయిలో ఉద్యోగావకాశాలను కల్పించే మరియు ఉద్యమ శీలతను పెంపొందించే బలమైన వృత్తి సంబంధ విద్యావిధానాన్ని కల్పించాలి.
* ఉన్నత సెకండరీ స్థాయిలో సాధారణ విద్యకు మరియు ప్రత్యేకంగా ఎంచుకున్న భాషల్లో కృషి చేయడానికి అవకాశం కల్పించాలి.
* మానవీయతతో కూడినది, శిక్షణార్థికి సౌకర్యంగావుండేది, దోషరహితంగా వుండేది, ప్రతి స్పందనతో కూడిన మరియు పారదర్శక మైన మూల్యాంకన విధానాన్ని ఏర్పరచాలి
* పదవతరగతి దాకా బాహ్య పరీక్షల పూర్వ ప్రాబల్యాన్ని తగ్గించి ఉత్తీర్ణత మరియు అనుత్తీర్ణత అనే వర్గీకరణను తొలగించాలి.
* పాఠ్య (Scholastic) మరియు సహపాఠ్య (Co-Scholastic) విషయాల వర్గీకరణకు వివిధ విధానాలను అనుసరించాలి

పాఠ్యాంశ చట్రం ఫలప్రదంగా అమలు చేయడానికి క్రింది నిర్దిష్ట శిఫార్సులు చేయబడ్డాయి :-

* పునశ్చరణ (orientation) నిమిత్తం అమలు పరచదగిన పథకాలను చేపట్టటం; అధ్యాపకులు, తల్లిదండ్రులు, సమాజం మరియు నిర్వాహకులు పాల్గొనడం, జవాబుదారీ తనాన్ని కలిగివుండటం.
* విలువలను ఉత్తేజ పరచడానికి నిర్దిష్టమైన అమలు విధానం, విద్యార్థులు ఎదుర్కొనే అనేక సవాళ్లను ముఖ్యవాహినిలో చేర్చటం, దేశంలోని శిక్షణా క్షేత్రాలలో సాధించాల్సిన అంశాలను సాధించడానికి అవసరమైన వనరులను క్రోడీకరించటం.

# సారాంశం

## (SUMMARY)

విద్యారంగానికి సంబంధించి ముఖ్యంగా పాఠశాల విద్యకు సంబంధించిన విధానాలు మరియు కార్యక్రమాలను ఏర్పాటు చేయటం, అమలుపరచటం గురించి భారత ప్రభుత్వానికి జాతీయ విద్యా పరిశోధనా సంస్థ సలహాలను సహాయాన్ని అందిస్తుంది. ఈ దేశ ప్రజల ఇష్టాలను అవసరాలను బట్టి ఖచ్చితంగా సరిపోయే మాదిరి పాఠశాల (Model School) పాఠ్యాంశాన్ని దేశంకోసం NCERT అభివృద్ధి పరుస్తోంది. దాదాపు ప్రతిదశాబ్దం తర్వాత NCERT ఒక జాతీయ పాఠ్యాంశ చట్రాన్ని పాఠశాల విద్యకోసం ప్రవేశ పెడుతూ, ప్రధాన విషయాలను, వివాదాంశాలను దేశం ముందు వుంచుతోంది. ఆ తర్వాత తమ స్వంత పాఠ్య ప్రణాళికలు, పాఠ్యాంశ సామగ్రిలను అభివృద్ధి పరచుకునే నిమిత్తం ఈ పాఠ్యాంశ మార్గదర్శక సూత్రాలను తమకు తగినట్లుగా మార్చుకోవడానికి లేదా వాటిని అలాగే అంగీకరించడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛవుంది.

నూతన పాఠ్యాంశ చట్రాన్ని పరిష్కరించే నూతన కార్యానికి NCERT 1999 లో చొరవతో పూనుకుంది. తర్వాత, పాఠశాల విద్యకై జాతీయ పాఠ్యాంశ చట్రం, 2000 వెలువడింది. అందులో అయిదు అధ్యాయాలున్నాయి.

౧ వ అధ్యాయం :-

ఈ అధ్యాయం దేశానికి సంబంధించిన నేటి, రేపటి సంగతీ సందర్భాల గురించి వివరిస్తుంది. గత యాభై యేళ్లుగా సాధించిన సామాజిక సాంస్కృతిక అంశాల పూర్వాపర సంబంధాల గురించి అర్థం చేసుకోవడానికి, ప్రశంసించడానికి అవసరమైన పరిచయాన్ని ఇది కలిగిస్తుంది. ఇది ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక కాలాలకు చెందిన సంక్షిప్తచరిత్రను తెల్పుతుంది. స్వాతంత్ర్యానంతర భారతదేశంలోని పాఠశాల విద్య గురించిన సంక్షిప్త దృశ్యాన్ని చూపడంలో పాఠ్యాంశ అభివృద్ధి విధానం యొక్క చారిత్రక దృక్పథం ఈ మధ్యకాలంలో కలిగిన మార్పులను దర్శించడానికి సహాయపడుతుంది. ఈ నేపథ్యానికి విరుద్ధంగా పాఠ్యాంశాలు ప్రాథమిక (elementary) స్థాయిలోను, మాధ్యమిక (Secondary) మరియు ఉన్నత మాధ్యమిక (higher secondary) స్థాయిల్లోను పాఠ్యాంశానికి తగినట్లుగా ప్రతిబింబించాల్సి వుంది కనుక, వివరంగా విస్తృతీకరించబడ్డాయి. పాఠ్యాంశ వికాసం అనే ఒక చురుకైన అంశం వేగంగా మారే సమాజానికి తగినట్లు స్పందించాల్సి వుంది. అది సమాజంలో విద్య నేర్చుకునే వాళ్ల మధ్య అసమానతలను తొలగించి సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక విషయాలకు స్పందించి, అత్యుత్తమత్వాన్ని పెంపొందిస్తుంది. మరోమాటలో చెప్పాలంటే, ఈ పాఠ్యాంశం ఔచిత్యం (relevance) సమానత్వం (equity) శ్రేష్ఠత (excellence) అనే మూడు స్తంభాలపై నిలబడితీరాలి. ఆ విధంగా పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలలో సమన్వయాత్మక సంఘం విద్యను ఒక ప్రధానాంశంగా కల్పించడం జరుగుతుంది. కనుక, విద్య నేర్చుకునే వారిలో ప్రత్యేక అవసరాలను కలిగిన ఆడపిల్లలకు మరియు ప్రతికూల స్థితిలోని వర్గాలకు సమానావ కాశాలు మరియు ఉత్తమ గుణాత్మక విద్యావకాశాలు ఖచ్చితంగా లభిస్తాయి.

పాఠ్యాంశంలో ముఖ్యమైన ఇతర అంశాలుగా - దేశస్వరూపాన్ని బలపరచటం, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం, అలాగే దేశీయ పరిజ్ఞానాన్ని ఏకీకరించటం, మానవ జాతికి భారతదేశం ఏమిచ్చిందో చెప్పటం జరగాలి. నేటిలోకపు ప్రపంచీకరణ (globalisation) ప్రభావానికి ప్రతిస్పందిస్తూ కలిసి పనిచేయడం, సహజీవనం నేర్చుకుంటూ దానిని వికసింప చేసుకునే దారిని తెలుసుకోవడమన్నది చాలా ముఖ్యమైన అంశం. అంతేకాక, ఈ అంశం పాత పద్ధతులకు క్రొత్త అవకాశాన్ని కనిపెట్టవలసి వుంది. ప్రతిక్రియాశీల సమాజ వికాసానికి సమాచార ప్రసార సాంస్కృతిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి, విద్యను జీవన సామర్థ్యంతోను విలువల వికాసంతోనూ ముడివేయడం గురించిన పాఠ్యాంశాలను తీవ్రంగా పరిగణించాల్సి వుంది. ప్రాథమిక విద్యను సార్వజనీనం చేయడమన్నది మనదేశపు ప్రధాన ఉద్దేశ్యాలలో ఒకటి. ఈ హామీని త్వరగానే నెరవేర్చవలసి వుంది. ఈ దిశలో ప్రత్యామ్నాయ మరియు సార్వత్రిక పాఠశాల (open school) విధానాల పాత్ర చాలాకీలకమైనది. పాఠ్యాంశానికి సంబంధించిన వివిధ విషయాలను ఏకీకరించడం, పాఠ్యాంశాల భారం మోపకుండా వుండడం, దానిని ఔచిత్యవంతంగా, సమర్థవంతంగా వుండేట్లు చేయడం ప్రధానమైన సవాళ్లలో ఒకటి. పనికోసం విద్య అనేది మరో ముఖ్యాంశం. దానికి స్థానిక అవసరాలను, వనరులను ఆధారంగా చేసుకుని కార్యక్రమాలను

ప్రాచుర్యంలోకి తేవలసిన అవసరం వుంది. పాఠ్యాంశ భారం గురించి చిత్తశుద్ధితో మాట్లాడవలసి వుంది. కాలాన్ని బట్టి పాఠ్యాంశాలను తగ్గించటంతో పాటు పిల్లల వికాస సామర్థ్యాల మధ్య వున్న అననురూపత (mismatch) ను తొలగించటం ఒకవైపు, పాఠ్యాంశాల ఆపేక్ష మరియు అభ్యసన పద్ధతుల గురించి బోధించటం అన్నవి మరోవైపు పాఠ్య విషయ భారాన్ని తగ్గించటంలో హెచ్చు ఫలితాన్ని ఇస్తాయి. జ్ఞానార్జనలో నమూనాకు బదులుగా నిర్మాణాత్మకత పిల్లలకు సామాజికానుభవాన్ని కలిగిస్తుంది. ఈ ప్రయత్నం పిల్లలను విద్యార్జనలో చురుకుగా వుండేలా చేస్తుంది. చదువుకునేవారి అన్ని రకాల వికాసానికి బుద్ధి (cognition), భావం (emotion), క్రియ (action) అనే వాటిమధ్య సమన్వయం అవసరం. సంప్రదాయ ప్రజ్ఞ కాక, బహళ ప్రజ్ఞ నేడు స్థానం సంపాదించుకుంది. అది పాఠ్యాంశ వికాసంలో ప్రతిబింబించాలి. సంస్కృతి నిర్దిష్టంగా కలిగిన బోధనాంశాలు, రసభావ వికాసం (aesthetic sensibility) నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం, పాఠ్యాంశ వికాస రచనలో శిక్షకులకు అధికార మివ్వటం కార్యశీలత మరియు మూల్యాంకనం అన్న వాటి గురించి బలంగా చెప్పాల్సిన అవసరం వుంది.

విద్యను ఆజీవ ప్రక్రియ (lifelong process) గా పరిగణించాలి. వేగంగా మారే ప్రపంచంలో నూతన వికాసాంశాలు పాఠ్యాంశంలో తగిన స్థానాన్ని వెంటనే పొందవలసి వుంది. కనుక, అలాటి అంశాలకు చోటు కల్పించడానికి ప్రస్తుత పాఠ్యాంశంలో రెండు మూడేళ్లకోసారి ముందుగా ముఖ్యాంశ రూపంలో పొందు పరచవలసి వుంటుంది.

దేశ పరిమాణాన్నీ, ప్రాపంచిక అనుభవాల్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యాంశ వికాసాన్ని సమన్వయ పద్ధతిలో వికేంద్రీకరించటం మరియు అమలు పరచడాన్ని గురించి ప్రతిపాదించబడింది. అంటే, కేంద్ర స్థాయిలో స్థూల పాఠ్య ప్రణాళికను వృద్ధి పరచగా రాష్ట్రాలు దానిని అధ్యయనం చేసి తమకు అనువైనరీతిలో విశ్లేషించుకోవచ్చు. పై విధంగా పాఠ్యాంశ ప్రణాళికను రూపొందించడంలో విద్యావేత్తల యొక్క, స్వహితాసక్తి కలిగిన వారి (stake holders) యొక్కపాత్ర, అభిప్రాయాలు అతికీలకమైనవి.

**౨ వ అధ్యాయం :-**

పదేళ్లలో సాధారణ విద్యను పూర్తిచేసే ప్రాథమిక, సెకండరీ స్థాయిలకై పాఠ్యాంశ నిర్వహణ కోసం ఈ అధ్యాయం ఉద్దేశించబడింది. విద్య గురించి సాంఘిక అవసరాలను నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో సందర్భావసరాలను బట్టి 'జాతీయ విద్యావిధానం, 1986' మరియు 'ప్రాథమిక మాధ్యమిక (secondary) విద్యకై జాతీయ పాఠ్యాంశం ఒక నమూనా 1988' వీటి స్థూల పాఠ్యక్రమ పరిధిలో కొన్ని అవసరమైన అంశాలు గుర్తించబడ్డాయి. పాఠశాల విద్యావిధానంలో దేశమంతటా ఒకే పద్ధతి వుండటం (అంటే 10+2) త్రిభాషా సూత్రాన్ని కొనసాగించడం, మాతృభాషను బోధనా మాధ్యమంగా ప్రయోగించడం వంటివి ప్రస్తుతానికి అవసరం.

**నొక్కి చెప్పాల్సిన అంశాలు :-**

* ప్రాథమిక జీవన కౌశలాలను (basic life skills), ఉద్వేగపూరిత ప్రజ్ఞను (emotional intelligence) పొందడానికి సహాయపడే నిమిత్తం విస్తృత దృక్పథం గల సాధారణ విద్యను, మాధ్యమిక స్థాయి చివరిదాకా చదువుకునే వారందరికీ కల్పించడం.

* 'నేర్చుకోవటం ఎలాగ అనేది నేర్చుకోవటం' అనే నిపుణ అంశాన్ని నొక్కి చెపుతూ ప్రాథమిక సెకండరీ స్థాయిలకు ఒక ఉమ్మడి విద్యా పథకం, విషయం నేర్చుకునే విధానంలో సులువు అన్నవి ప్రత్యేక అవసరాలు కలిగిన వారితోసహా అభ్యసించేవారికి అందరికీ తగినట్లు వుండడం.

* పాఠశాల విద్యలో అన్ని స్థాయిల్లోను మౌలిక విధులను, ప్రధాన పాఠ్యాంశ విషయాలను చేర్చటం.

విద్యార్థి స్థాయి అవసరాలకు, పరిస్థితులకు తగినట్లు విద్యను రూపొందించడానికి కనీస అభ్యసన స్థాయిని సక్రమంగా అమలుపరచటం అవసరం. అలాగే ఉపాధ్యాయుని యొక్క, పాఠశాల యొక్క, స్థానిక అధికారుల యొక్క ప్రేరణకు, ప్రయోగానికి అవకాశాన్ని కల్పించటం అవసరం. శుభ్రత, సమయపాలన, సహనం, న్యాయం జాతీయతా స్వరూపస్పృహ, శాంతి భద్రతలపై - నిజాయితీపై గౌరవం అనే వ్యక్తిగత, సాంఘిక, జాతీయ అధ్యాత్మిక విలువలను పెంచిపోషించటం, కోసం పాఠశాల పాఠ్యాంశంలో విలువల విద్యకు

ప్రాధాన్య మివ్వాలి. దేశంలోని అన్ని ప్రధానమతాల గురించి బడిపిల్లలలో జాగృతిని కలిగించాలి.

**క్రొత్తగా నొక్కిచెప్పవలసిన అంశాలలో ఇవికూడా చేర్చబడ్డాయి :-**

* పేదరికం, అజ్ఞానం, అనారోగ్యం, అవినీతి, హింస వంటి అరిష్టాలను తొలగించటం; సమానత, ఆరోగ్యం, శాంతి సౌభాగ్యాలను గురించి హామీ ఇవ్వడం.
* భారతీయ సంప్రదాయంలో నాటుకుని వున్న ఆలోచనలు, అనుభవాలు, పరివర్తనలు, నీతిసూత్రాలు- వీటిని ప్రపంచ ఆలోచనలలో ముడివేయడం.
* బాలల హక్కులు అందులోనూ ముఖ్యంగా ఆడపిల్లకున్న హక్కులతో సహా మానవహక్కుల సంరక్షణ.
* త్వరిత అవకాశాలతో విద్యయొక్క అన్ని వలయాలలోను విద్యార్థులలో వైవిధ్యమయ బుద్ధి శక్తిని మరియు కర్తవ్య శక్తిని పెంచిపోషించాలి.
* విషయ మూలకం, ఉపాధ్యాయ మూలకం, అయిన విద్యర్థికి విధాన మూలకం, విద్యార్థికి స్నేహపరము అయిన విద్య గురించి నొక్కి చెప్పాలి.
* వార్తా మరియు ప్రసార సాంకేతికతను ఉపయోగించడం

  విద్యార్థి వ్యక్తిత్వాన్ని వికసింపచేయటం అభివృద్ధి గురించిన జాతీయ లక్ష్యాలేమిటో తెలుసుకోవటం అన్నవాటిని నొక్కి చెప్పటం విద్య యొక్క సాధారణ ఉద్దేశ్యాలు. కనుక, క్రిందివాటి గురించి కేంద్రీకరించ బడింది :

* పరిణామ శీలమైన సాంకేతికాంశాలకు దేశం యొక్క సంప్రదాయ వారసత్వాల కొనసాగింపుకు మధ్య ఒక సమతౌల్యం కలిగిన సంయోగాన్ని కలిగించటం.
* దేశ పరిస్థితిని బట్టి ప్రపంచీకరణ వల్ల, ఉదారవాదంవల్ల కలిగే మంచి చెడుల ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.
* 'వసుధైవ కుటుంబక' మనే స్ఫూర్తితో ముడిపడిన దేశభక్తి, జాతీయతాభావమూ.
* వ్యక్తిని మానవునిగా చేసి, సామాజికంగా శక్తిమంతునిగా చేసి, జీవితానికొక అర్థాన్నీ, లక్ష్యాన్నీ యిచ్చే వ్యక్తిగత, సామాజిక, జాతీయ, నైతిక, అధ్యాత్మిక విలువలలో కూడిన గుణాలు.
* చదువుకునే సమాజాన్ని సృష్టించడానికి అనువుగా స్వంతంగా నేర్చుకోవడం, తనకై తాను నిర్దేశించుకున్న పద్ధతిలో నేర్చుకోవడం, ఆజీవన పర్యంతం నేర్చుకోవటం అన్న అవసరమైన అర్హతలు మరియు విలక్షణతలు.
* ఆయా వయోపరిమితులను బట్టి విద్యార్థుల శారీరక, మానసిక, సామాజిక మరియు ఉద్వేగాత్మక వికాసం అనేవాటికి అనుగుణమైన విద్యార్థి కేంద్రీకృత మార్గాన్ని గురించి నొక్కి చెప్పాలి ఈ సందర్భంలో పిల్లల వికాసానికి సంబంధించి సంప్రదాయిక పియాజెషియన్ నమూనా (Piagetion model) నుంచి నేర్చుకునేవారి సామీప్య వర్ధన వలయానికి (zone of proximal development) మారట మన్నది హెచ్చు ప్రాధాన్యత వున్న అంశం.

**అధ్యయన ప్రణాళిక (scheme of study) :-**

విద్యయొక్క సాధారణ లక్ష్యాలను గుర్తుంచుకుని పాఠశాల విద్యలోని వివిధ స్థాయిలలో పాఠ్యాంశ భారమనే సమస్యను ఉద్దేశ్యించి ఒక అధ్యయన ప్రణాళిక ప్రతిపాదించబడింది. అది ఇలా సిఫార్సు చేస్తూవుంది. (a) 4-6 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలకు రెండేళ్ల పాటు శిశు సంరక్షణ మరియు శిక్షణ లభింపచేయాలి. బోధనలు మూల్యాంకనాలు లేకుండా కేవలం బడికి రావటం గురించి వారికి పాఠశాల అనుభవం కలిగించాలి. (b) ఒకభాషను నేర్చుకోవాలి ( మాతృభాష / ప్రాంతీయ భాష) గణితం, ఆరోగ్య మరియు ఉత్పాదక జీవన కళ గురించి 1 వ మరియు 2 వ తరగతులలో చదవాలి. దీనికి తోడు 3,4,5 తరగతులలో పరిసరాల విజ్ఞానం కూడా బోధించ బడుతుంది. (c) ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక (secondary) స్థాయిలలో చెప్పవలసిన

విషయాలలో మూడు భాషలు (మాతృభాష/ ప్రాంతీయ భాష, ఒక ఆధునిక భారతీయ భాష మరియు ఇంగ్లీష్) చేరుతాయి. గణితం, విజ్ఞాన మరియు సాంకేతిక శాస్త్రాలు, వృత్తివిద్య, కళావిద్య (లలితకళలు ; దృశ్య మరియు ప్రదర్శన కళలు) ఆరోగ్య మరియు వ్యాయామ విద్య (ఆటలు, పోటీలు, యోగ, NCC, స్కౌటు మరియు గైడ్, రెడ్‌క్రాస్ లను కలిపి) ఇదికాక, కంప్యూటర్ విద్యకూడ వీలైన చోటంతా లభింప జేయబడుతుంది.

పాఠశాల పాఠ్యాంశంలో క్రింది విలక్షణాంశాలు కూడా వున్నాయి:-

* విషయబోధన, పరీక్షలు వంటి మామూలు విధానాలు లేకుండా ఆరోగ్యకరమైన, ఆనందకరమైన, విద్య నేర్చుకునే వారందరికి అలసటలేని శిశు సంరక్షణ మరియు శిక్షణ విధానం.
* ప్రాథమిక స్థాయిలోని తొలిరెండేళ్లలోనే భాషలతో, గణితంతో పరిసరాల విద్యను ఇంకా ఇతర వ్యాపకాలతో సమన్వయించటం.
* కళావిద్యను, ఆరోగ్య మరియు వ్యాయామ విద్యను, వృత్తివిద్యను 'ఆరోగ్య మరియు ఉత్పాదక జీవనకళ' (Art of healthy and productive living) ను ప్రాథమిక స్థాయిలో సమన్వయ పరచటం.
* మాధ్యమిక స్థాయిదాకా గణితాన్ని జీవితానికి సమీపంగా తీసుకు రావటం, ప్రస్తుత మున్న విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలో ప్రయోగాత్మక గణిత నిమిత్తం గణితానికి ఒక స్థానం కల్పించటం.
* ప్రాథమికోన్నత, మాధ్యమిక (secondary)స్థాయిలలో ఆటలు, పోటీలు, యోగ, NCC, స్కౌట్ మరియు గైడ్స్, రెడ్‌క్రాస్ అనే వాటిని ఆరోగ్యమరియు వ్యాయామ విద్యక్రింద చేర్చడం.
* మాధ్యమిక స్థాయి దాకా విజ్ఞాన మరియు సాంకేతిక శాస్త్రాన్ని సమైక్యపరచటం.
* ప్రాథమికోన్నత, మాధ్యమిక స్థాయిలలో సాంఘిక శాస్త్ర బోధనకు సమన్వయ విషయాత్మక విధానం.
* హిందీ భాషలో సంయుక్తకోర్సులలో భాగంగా సంస్కృతాన్ని బోధించడం, ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలలో ప్రాంతీయభాషలను మాతృభాషలుగా తగినచోట బోధించడం - వీటిని మాధ్యమిక స్థాయిలో ఒక ఐచ్ఛిక విషయంగా బోధించడం.
* దేశపు అధికార భాషగా హిందీ బోధనకు తప్పని సరి ప్రాధాన్యత నివ్వడం.
* పాఠశాలల అవసరాలను, లభించే మౌలిక సదుపాయాలను బట్టి మాధ్యమిక స్థాయిలో విదేశీ భాషలను బోధించడానికి అవకాశాన్ని కల్పించటం.
* ఒకొక్క విషయానికి తగినంత సమయాన్ని కేటాయిస్తూ పాఠ్య మరియు సహపాఠ్య విషయాలకు ప్రాధాన్యతనివ్వడం.
* ఖచ్చితమైన మరియు శక్తివంతమైన ప్రత్యామ్నాయ పాఠశాలవిధానం సార్వత్రిక పాఠశాలవిధాన వికాసానికి అవకాశాన్ని కల్పించటం.

**3 వ అధ్యాయం :-**

జాతీయ పాఠ్యాంశ చట్రంలో మొదటిసారిగా చేర్చబడ్డ అంశమైన ఉన్నత మాధ్యమిక (Higher secondary)స్థాయిలో పాఠ్యక్రమ నిర్వహణ అనేదానిని గురించి ఈ అధ్యాయం వివరిస్తుంది.

ఉన్నత మాధ్యమిక స్థాయి విద్య ఎన్నోరకాలుగా పెద్ద సవాళ్లను విసురుతుంది. విద్యార్థులు అతికీలకమైన కౌమారం నుంచి యవ్వనానికి పరిణమించే వయసులో తమ అవసరాలకు, ఇష్టాలకు, సామర్థ్యాలకు, ఉద్దేశ్యాలకు తగిన కోర్సులను ఎంచుకోవచ్చు. వాళ్లు ప్రత్యేక విద్యలకు లేదా ఉద్యోగాన్ని కల్పించే వృత్తి శిక్షణా కోర్సులకు, గానీ వెళ్లవచ్చు. ఈ స్థాయి తర్వాత కొందరు పెద్ద చదువులను ఎంచుకోగా చాలామంది విద్యార్థులు వృత్తి ప్రపంచంలోకి అడుగు పెడతారు. కాబట్టి జ్ఞానం గురించి, నైపుణ్యం గురించి, అభిప్రాయాల గురించి, ఉద్యమ శీలత గురించి ఈ స్థాయిలో విద్య కేంద్రీకరించ బడవలసి వుంది. జీవన పరిణామాలను, సవాళ్లను ఎదుర్కోవడానికి యువజనులను శక్తిమంతులుగా చేయడానికి, తగినట్లుగా జాగ్రత్తగా నొక్కి చెపుతూ సాంస్కృతిక, నైతిక విలువలను పెంచి పోషించటం తప్పనిసరి.

సమానత్వం, నైపుణ్యం అనే వాటికి ప్రాముఖ్యత నివ్వాలి. ప్రస్తుతమున్న అసమానతలను తొలగించడానికి గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో, మారు మూల గ్రామాల్లో విద్యాసంస్థల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అదేసమయంలో విద్యలో జాతీయ ప్రమాణాలు ఏ అంతర్జాతీయ ప్రమాణాలతో నైనా సరే పోల్చడానికి వుండేటట్లు హామీ ఇవ్వాలి.

ఈ స్థాయిలో కోర్సులు విద్యావిషయికమనీ వృత్తి విషయికమనీ రెండు ధారలుగా చీలిపోతాయి. విషయాలనెంచుకోవడంలో సౌలభ్యం (flexibility), విద్యారీతి అనేవి సంప్రదాయ నిర్బంధాలను తొలగిస్తూ రావాలి. ఈ రెండు ధారలలోను వివేచనతో కూడిన మౌలిక కోర్సులను మరియు అవసరం కలిగి ఎంచుకోబడిన కోర్సులను అందుబాటులో వుండేలా చేయాలి. విద్యావిషయిక, వృత్తి విద్యావిషయిక ధారలమధ్య వివిధ సంప్రదాయిక విషయ వర్గాలమధ్య అడ్డంకులు కల్పించే మానసికమైన బిడియాలు తొలగించబడాలి. సార్వత్రిక పాఠశాల విధానాన్ని ఈ రెండు ధారలకు వుపయోగించవచ్చు. సంప్రదాయ శిక్షణా పద్ధతికి, ప్రత్యామ్నాయ సార్వత్రిక పాఠశాల విధానానికి మధ్య పరస్పర అవలంబనా సంబంధం శిక్షకులకు వుపయోగకరంగా వుంటుంది. ఈ స్థాయిలో నిదానంగా షాణ్మాసిక (semester) పరీక్షా విధానాన్ని పరిచయం చేయవచ్చు. నేర్చుకోవటంలోనూ, మూల్యాంకనంలోనూ అది ఒక సౌలభ్యాన్ని కలిగిస్తుంది.

ఈ స్థాయిలో పాఠ్యాంశం రెండింటిమధ్య తగిన సంబంధాన్ని కలిగిస్తూ విద్యావిషయికమనీ, వృత్తి శిక్షణ కళ అని రెండు ధారలక్రింద నిర్వహించవచ్చు. విద్యావిషయికధారలో పాఠ్యాంశం ఇలా వుంటుంది :

(i) భాష, సాహిత్యం, వృత్తివిద్య, ఆరోగ్య - వ్యాయామ విద్య, ఆటలు, పోటీలు అనేవాటితో కూడిన మౌలిక విషయం. (ii) ఎంపిక చేసుకున్న కోర్సులలో మూడు ఎంచుకున్న విషయాలుంటాయి. వీటిని సంప్రదాయిక అధ్యయన విషయాల గుంపునుంచి అలాగే వినియోగదారుని విద్య, చట్టం గురించిన విద్య, జనాభా విద్య, వలసవిద్య, సంక్షోభ నిర్వహణ (disaster management), కంప్యూటర్ విజ్ఞానం, అనువంశిక విజ్ఞానం (genomics), పరిసరాల విజ్ఞానం, యోగ వంటి బలమైన కొన్ని కొత్త సబ్జక్టుల గురించి ఎంచుకోవలసి వుంటుంది. ఆధునిక భారతీయ భాషలనుంచి రెండవ భాషనుఎంచుకోవచ్చు. సంస్కృతం, సంప్రదాయభాషలు, ఇంగ్లీషు (విద్యావిషయమైనది లేదా ప్రత్యేకమైనది) అలాగే ఇతర విదేశీ భాషలను కూడా ఎంపిక చేసుకున్న సబ్జక్టులనుంచి ఎంచుకోవచ్చు. మౌలిక విద్య, ఎంపిక చేసుకున్న విద్య అనే రెంటినీ నేర్చుకునేవారి ఇష్టానికి వదిలిపెట్టాలి.

పాఠశాల విద్యలోని అన్ని స్థాయిలలోను వృత్తి శిక్షణకు ఉన్నత ప్రాధాన్యత నివ్వాలి. వృత్తి శిక్షణా కోర్సులు ఉన్నత మాధ్యమిక స్థాయిలో తక్కిన రెండేళ్ల కోర్సులాగ నిర్బంధంగా వుండక పోవచ్చు. సౌలభ్యంగా వుంటూ, అప్పుడప్పుడు సమీక్షించుకోవడానికి వీలుగా వుంటాయి. బడికి పోని ఆడపిల్లల అవసరాలకు తగినట్లు ఉద్యమశీల మరియు సంప్రదాయేతర సాంకేతికాంశాల గురించి అనియత వృత్తి శిక్షణా కార్యక్రమాలలో నొక్కిచెప్పాలి. ఈ మేరకు శిక్షణా కాలంలో వ్యత్యాసముండే బహుళ ప్రవేశ మరియు బహుళనిర్గమన విధానంలో వున్న కోర్సులను పరిచయం చేయవచ్చు, ఈ కార్యక్రమాలు స్త్రీలు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, శారీరక వైకల్యం కల వ్యక్తులు వంటి ప్రయోజనం పొందని వర్గాల (disadvantaged groups) అవసరాలను తీర్చాలి.

వృత్తివిద్యలో శ్రేష్ఠత, పోటీ మూలకమైన పాఠ్యాంశం, పాఠశాలలు - పరిశ్రమలు మధ్య లంకె అన్నవి వృత్తి విద్యా శిక్షణ ముఖ్యలక్షణాలు. నిర్వహణరంగానికి, సేవారంగానికి, గ్రామీణ మరియు వ్యవసాయ మూలకమైన పరిశ్రమలకు, వ్యవసాయానికి, వ్యాపారానికి కావలసిన అవసరాలకు వృత్తివిద్య సేవచేయాలి.

భాషాసాహిత్యాలు, సాధారణ అధ్యయనాంశాలు, ఆరోగ్య మరియు వ్యాయామ విద్యవంటి వాటితో కూడిన మౌలిక కోర్సు అనే బలమైన భాగాన్ని కూడా వృత్తికళ అనే ధార కలిగి వుంది. వ్యవసాయం, ఇంజినీరింగ్ మరియు సాంకేతిక శాస్త్రాలు, వ్యాపార వాణిజ్యాలు, కంప్యూటర్ అప్లికేషన్, హోమ్‌సైన్సు, ఆరోగ్యం, పారామెడికల్ సేవలు, కళలు అనే విషయాలను ఈ ధార ఎంపికచేసుకున్న కోర్సులక్రింది కలుపుకుంటుంది.

వృత్తివిద్యకు ప్రత్యేక సూచనలలో కూడిన వ్యూహాలు అవసరం. పాఠశాల శిక్షణ మరియు ఉత్పాదక కేంద్రాలు, అప్రెంటిస్‌షిప్ మరియు కార్యక్షేత్ర అనుభవం (Internship) జ్ఞానాన్నీ, నైపుణ్యాన్నీ సమన్వయించడం ఇందులో చేరుతాయి.

4 వ అధ్యాయం :-

విద్య నేర్చుకునే వాళ్ల అభివృద్ధి గురించిన నిర్ణీత పద్ధతిలో చేసిన మూల్యాంకనపు ప్రమాణాలను ఈ అధ్యాయం ఇముడ్చుకుంటుంది. కోర్సు విషయమూ, తరగతి విధానం ఎంత శక్తివంతంగా వుంది అన్న విషయమూ అలాగే నేర్చుకునే వాళ్ల వైయక్తిక వికాసమూ అనేవాటి గురించి ఎప్పటికప్పుడు తెలుసు కోవడానికి పాఠ్య, సహపాఠ్య విషయాలలో నిర్ణీత పద్ధతి ప్రకారం చేసిన సంగ్రహణ, విశ్లేషణ, వ్యాఖ్యానాలు ఇందులో వుంటాయి. పాఠశాలవిద్యలోని గుణాత్మక విలువలను ప్రభావితం చేసే బలమైన సాధనంగా దీనిని ఉపయోగించవచ్చు. మూల్యాంకన మనేది వాస్తవంగా, విశ్వజనీయమైనదిగా విలువైనదిగా, పారదర్శకంగా, మానవీయంగా వుండి సౌలభ్యాన్ని కల్పించాలి, విద్యార్థుల శ్రేష్ఠతకు తోడ్పడే సరైన నిర్ణయాలను తీసుకోడానికి ఇది సహాయ పడుతుంది.

మూల్యాంకనంలో ప్రస్తుతమున్న ధోరణి సహపాఠ్య విషయాలను నిర్లక్ష్యం చేస్తూ పాఠ్యవిషయాలకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తూంది. సమస్యా పరిష్కారం, సృజనాత్మక చింతన వంటి ఉన్నత మానసిక ప్రవృత్తులతో సహా సామర్థ్యాల కంటె విషయాలను గుర్తు పెట్టుకోడానికే అగ్రస్థానమివ్వబడింది. పిల్లల అసలు సామర్థ్యమేమిటో గుర్తించబడటం లేదు. పబ్లిక్ పరీక్షల గురించిన భయం, అనుత్తీర్ణత గురించిన సంఖ్యావివరాలు ఒక మానసికమైన ఆందోళనను కలిగిస్తాయి. ఇవి హతాశులను చేస్తాయి. కొన్ని సార్లు దారుణ ప్రమాదాలకు దారితీస్తాయి. ఈ విధానంలో రోగపరిహారానికి, చికిత్సావిధానానికి అవకాశం లేదు. అన్నిటికంటె పరీక్షానంతర పరిణామ ప్రభావం (backwash effect) అనేది బోధనకున్న పరిధిని అపరిమితం చేస్తూంది. అంతేకాక నిర్ణీత బోధనా క్రమాలలో ప్రత్యేక బోధనా ప్రావీణ్యత సాధించాలన్న ఆలోచన నిష్ఫలమై పోతోంది.

పాఠ్య మరియు సహపాఠ్య విషయాల యొక్క విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి మూల్యాంకన మన్నది లాభదాయంగా వుపయోగ పడేలా వుండాలి. రూపాత్మక మరియు సారాత్మక మూల్యాంకనాలు రెండూ ఒక చక్కని సామరస్యంతో ఉపయోగించ బడాలి. బాగా నేర్చుకో లేని పిల్లలను పరిష్కార ప్రమాణాలను ఏర్పరచడానికి మొదటిదానిని ఉపయోగించగా, నేర్చుకునే వాళ్లకు సంబంధించిన విభజనకు, ప్రగతికి రెండవ దానిని వుపయోగిస్తారు. ఇది మూడు స్థాయిలలో స్థాపించబడవచ్చు, స్వయం ఉల్లేఖితం (self referenced) ప్రమాణ ఉల్లేఖితం (criterion referenced) మరియు రూఢి ఉల్లేఖితం (norm referenced) మూల్యాంకనం యొక్క పరమలక్ష్యం ఏమిటంటే, విద్యార్థుల వ్యక్తిత్వానికి సంబంధించిన సర్వతోముఖాభివృద్ధి. ప్రస్తుతం పదవతరగతికి ముందున్న పరీక్షలకు బదులుగా నిరంతర సమగ్ర పాఠశాల ఆధారిత మూల్యాంకనాన్ని చేర్చాలి. బోర్డు నిర్వహించబోయే మొదటి పబ్లిక్ పరీక్ష కేవలం పాఠ్య విషయాలలో మాత్రమే వుండాలి. సహపాఠ్య విషయ శిక్షణను పాఠశాల మూలకంగా విలువకట్టాలి. దాని ఆధారంగా వర్గీకరణ (grading) ఇవ్వబడు తుంది.

ప్రాథమిక పూర్వ స్థాయిలో ఔపచారిక (formal) మూల్యాంకనంతో అవసరం లేదు. అది సహజంగా రూపాత్మకంగావుండాలి. తప్పుదిద్దే పద్ధతిని కూడా నేర్చుకోవడంలో భాగంగా పిల్లలకు దోషస్పృహ కలిగించకుండా చేయాలి.

ప్రాథమిక స్థాయిలో ఔపచారిక మూల్యాంకనం కొనసాగించవలసి వుంది. ఈ విషయంలో నిరంతరమైన కొనసాగింపు, విషయ సంగ్రహణం అనేవాటిపై నొక్కి చెప్పాలి. పరిశీలన, మౌఖిక తంత్రాలు (oral techniques) అనే వాటిని బహుళంగా ఉపయోగించాలి. పేపరు, పెన్సిలుతో రాసే పరీక్షలను 3 వ తరగతి నుంచి ఆరంభించవచ్చు. ప్రమాణ ఉల్లేఖిత పరీక్షలు (criterion referenced tests) పరిహార బోధనా ప్రమాణాలు (remidial measures) అనేవి సమర్థ స్థాయిని అందుకోవడానికి సహాయపడతాయి. పాఠ్యవిషయాలలోని మూడు అంశాల, సహపాఠ్య విషయాలలోని మూడు నేరుగా వున్న అంశాల ప్రయోగంతో విద్యార్థుల నిర్వహణను విలువ కట్టవచ్చు. సహపాఠ్య విషయాల గురించిన మూల్యాంకనం ప్రతి మూడు నెలలకు ఒక సారి అందజేయబడుతుంది. 'క్యుములేటివ్ రికార్డ్ కార్డ్ '(cumulative record card) లను క్రమబద్ధంగా వాడకంలో వుంచాలి.

ఉన్నత ప్రైమరీ స్థాయి మౌఖిక లిఖిత పరీక్షలు కాక, అసైన్‌మెంట్లు, ప్రాజెక్ట్‌పని అనేవాటిని కూడా నిరంతర సమగ్ర మూల్యాంకన విధానంలోకి చేరుస్తారు. విద్యార్థులు సాధించిన సామర్థ్య స్థాయిని విలువ కట్టడానికి నిర్ణీత సమయాలలో ఉల్లేఖిత పరీక్షలను చేపట్టవచ్చు పరిశీలనా రేటింగ్ ప్రమాణం మరియు చెక్‌లిస్ట్ విధానం ద్వారా సహపాఠ్య విషయాల ఆరోపణలు విలువ కట్టబడతాయి. మూడు నెలలకు ఒకసారి నివేదిక

అందజేయబడతాయి. నైదానిక మరియు పరిహారబోధన ఒక సామాన్యలక్షణం. ఈ స్థాయిలో పాఠ్య విషయాలకు అయిదు సంపూర్ణ అంశాల యొక్క నేరుగా వర్గీకరణ, అలాగే సహపాఠ్య (Scholastic) విషయాల ప్రగతిని గుర్తించడానికి మూడు అంశాల యొక్క నేరుగా వర్గీకరణ అన్నవి కొనసాగుతాయి. స్వీయ మూల్యాంకనం, నిర్దిష్ట వర్గ మూల్యాంకనం (Peer evaluation) అనేవి సంపూర్ణ మూల్యాంకన ప్రక్రియలో భాగం వహిస్తాయి.

మాధ్యమిక స్థాయిలో నాలుగు సెమిస్టరులకు కోర్సులు సవరించబడతాయి. మూల్యాంకన మన్నది పాఠశాల మూలకంగా నిరంతర సమగ్రవిధానంలోనే వుండాలి. ప్రమాణ ఉల్లేఖిత పరీక్షలు నిర్ణీత కాలంలో ఏర్పాటుచేయ బడతాయి. తొమ్మిది అంశాల సంపూర్ణ వర్గీకరణ అనేది పాఠ్యవిషయాల ప్రగతి మూల్యాంకనానికి అవసరమవుతుంది. పరిశీలనద్వారా, పట్టికలను తనిఖీ చేసుకోవడం ద్వారా, నేరుగా అయిదు అంశాల వర్గీకరణ ద్వారా సహపాఠ్య విషయాలను విలువ కట్టవచ్చు. క్యుములేటివ్ రికార్డు కార్డులు నిర్వహించ బడతాయి. విద్యార్థుల కార్యభారాలలో వారి స్వీయప్రకటనాంశాలు, నిర్దిష్ట వర్గ మూల్యాంకనం అనేవి కూడా వుంటాయి. బాహ్యపరీక్షల పూర్వాధిపత్యం తగ్గించ బడుతుంది. పదవతరగతి దాకా 'ఉత్తీర్ణత ' 'అనుత్తీర్ణత ' అని ప్రకటించే అలవాటుకు స్వస్తి చెప్పబడుతుంది.

ఉన్నత సెకండరీ స్థాయిలో కోర్సులు పరిగణన పద్ధతి (credit system) ద్వారా నాలుగు సెమిస్టర్లుగా నిర్వహించబడతాయి. మొదటి మూడు సెమిస్టర్ల మూల్యాంకన మనేది పాఠశాలల బాధ్యత కాగా, నాల్గవ సెమిస్టర్ పరీక్షను 'బోర్డులు' నిర్వహిస్తాయి. ఇది విద్యార్థులకు తమ యశస్సు (credit) ను తాము సంపాదించుకునేటట్లు చేస్తుంది. శిక్షణాసంస్థలు పరిచయం చేయబడతాయి. పాఠశాలలు ప్రమాణ ఉల్లేఖిత పరీక్షలపై, బోర్డులు రూఢి ఆధారిత పరీక్షలపై దృష్టిని కేంద్రీకరిస్తాయి.

పాఠశాల మూల్యాంకన మాధారంగా విద్యార్జనలోని పాఠ్యవిషయ దృక్పథాలలో తొమ్మిది అంశాల పరిపూర్ణ వర్గీకరణ విధానాన్ని అనుసరించటం జరుగుతుంది. ఇది నేరుగా అంశాలను వర్గాలలోకి మార్చడానికి సహాయ పడుతుంది. సహపాఠ్య విషయాల మూల్యాంకనానికి అయిదు అంశాల నేరుగా వర్గీకరణ విధానం అనుసరించబడుతుంది. మూడవ సెమిస్టరులో పాఠ్య విషయాలకు; మూడవ, నాల్గవ సెమిస్టరులో సహపాఠ్య విషయాలకు ఇవ్వబడిన వర్గీకరణల గురించి పాఠశాలలు విద్యామండలికి తెలుపుతాయి. వీటిని చివరలో ఇచ్చే నమోదు పత్రంలో చేరుస్తారు. వర్గీకరణల స్థాయిని పెంచుకోవడానికి అవకాశాలు యివ్వబడతాయి.

ప్రమాణాలను నిర్వహించాలనే దృష్టితో పాఠశాల విద్యలోని ప్రతిస్థాయి చివరలోను నిర్ణీత కాలంలో ప్రగతి పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ పరీక్షలద్వారా నిర్ణీత కాలంలో సాధించిన ప్రగతిని గురించి అధ్యయనం చేయబడుతుంది. ఈ అధ్యయన కాల సారాంశం వ్యూహరచనకు, ఎలా కలుగ జేసుకుంటే బాగుంటుందో ఆ ప్రణాళికకు వుపయోగించబడుతుంది. అంతేకాక, సంస్థాగత, ప్రాంతీయ, రాష్ట్ర, దేశ ముఖ చిత్రాన్ని అభివృద్ధి పరచడానికి కూడా వుపయోగించ బడుతుంది. మూల్యాంకనంలో నవీన సాంకేతికాంశాలను కూడా వుపయోగించవచ్చు. వాటి వాడకం వేగవంతమైనదిగా, నమ్మదగినదిగా వున్న ఫలితాలను సాధించడానికి సహాయ పడుతుంది.

ప్రస్తుతమున్న 34 విద్యామండలులలో పదవ మరియు 12వ తరగతుల చివర జరిగే పరీక్షల మధ్య అంతరం చాలావుంది. వాటిని ఒకటిగా చేసే సామాన్య లేదా జాతీయ సాధనా ప్రమాణాలు ఏవీలభించటం లేదు. ఇంజినీరింగ్, వైద్యం, మ్యానేజ్‌మెంట్ వంటివాటి విషయంలో వృత్తివిద్యా సంస్థలు నిర్వహించే ప్రవేశ పరీక్షలలో బహురూపతకు ఇది దారి తీసింది. దీని కారణంగా విద్యార్థుల తలిదండ్రుల మనసుపై అవాంఛనీయమైన ఒత్తిడి, శ్రమ కలిగింది. అంతేకాదు. అనవసరమైన ఖర్చుకూ, దురాచారాలకూ అవకాశమిస్తూంది. ప్రస్తుతం ప్రమాణాలలో ఏకత్వాన్ని హామీ ఇవ్వడానికి ఒక నాణ్యతా పరిరక్షణ సాంకేతికత (Quality Control Mechanism) ఒక శక్తిగా పనిచేయడానికి అత్యవసరమైన ఏర్పాటును జాతీయ స్థాయిలో చేయవలసివుంది. జాతీయ విద్యా విధానం (National Policy on Education, 1986) క్రియాశీల కార్యక్రమం (Programme of Action, 1992) సిఫార్సు చేసినట్లుగా జాతీయ మూల్యాంకన సంస్థ (National Evaluation Organisation) ఏర్పడవలసి వుంది. ఇలాటి సంస్థ దేశవ్యాప్తంగా స్వచ్ఛందంగా పరీక్షలను నిర్వహిస్తూ తులనాత్మక నమూనాను ఏర్పరుస్తుంది. ఇది అభివృద్ధి పరమైన వ్యాపకాలనుండి పరిశోధనను నిర్వహించే దాకా ఎన్నో వివిధ ఇతర కార్యక్రమాలను చేపడుతుంది. ఇది విద్యార్థుల మూల్యాంకనంపై నేరుగా ప్రభావం చూపుతుంది. ఇది లాభాపేక్షరహితమైన సంస్థగా వుండి తీరాలి.

5 వ అధ్యాయం :-

జాతీయ పాఠ్యాంశ చట్రం అమలుకు తోడ్పడే వ్యూహాల గురించి ఈ అధ్యాయం వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ చట్రం విద్యావ్యవస్థకు మార్గ నిర్దేశం చేస్తుంది. ఉపాధ్యాయులలో ఈ పాఠ్యాంశచట్రం గురించిన సమగ్ర అవగాహన, నిర్వహణ తోడ్పాటుకు కట్టుబాటు, దృఢమైన రాజకీయ నిర్ధారణ మరియు అంతరావలోకన మనేవాటిపై ఈ పాఠ్యాంశ చట్ర ప్రభావం ఆధారపడివుంది. పాఠ్యాంశ చట్రాన్ని విజయవంతంగా కార్యరూపం ధరింపజేయడానికి బహుముఖ తంత్రోపాయాలతో వివిధ సంస్థలను కలుపుకోవాలి. అపుడు క్రింది విషయాలు సాధ్యమవుతాయి.

- రెండు సంవత్సరాల పాఠశాల పూర్వానుభవంతో 10+2+3 మాదిరి ఏకరూపత కలిగిన విద్యా నిర్మాణం.
- ముద్రిత మరియు అముద్రిత విధానాలలో క్రొత్తతరాల శిక్షణా సామగ్రిని పెంపొందించడం.
- శిక్షకులకు, విద్యా కార్యకర్తలకు, సముదాయానికి శిక్షణనిచ్చేయంత్రాంగం
- నిర్వహణ మరియు సాంకేతిక విధానాల చేయూతను దృఢం చేయడం.
- అంతర్నిర్మిత మధ్యకాలిక దిద్దు బాట్లకు అవకాశమిస్తూ బలమైన బోధనా యంత్రాంగం (monitoring mechainism)

సమన్వయిత వికేంద్రీకృత పాఠ్యాంశం, పాఠ్యక్రమం (syllabus) మరియు బోధనా సామగ్రి, వివిధ స్థాయిలలోని సంస్థలు ప్రాంతీయ అవసరాలకు అశయాలకు అనుగుణంగా స్పందించడంలో నహాయపడతాయి. దక్షత ఆధారంగా తయారు చేయబడిన పునశ్చరణ ప్రక్రియా సామగ్రి అనేవాటిని అభివృద్ధి పరుస్తున్న సమయంలోనే పాఠ్య విషయాలకు, సహపాఠ్యవిషయాలకు సమాన ప్రాముఖ్యత ఇవ్వ బడుతుంది. ఆ సమయంలోనే విపులంగా పాఠ్యక్రమ మార్గదర్శక సూత్రాలను తయారు చేయడం, సిలబస్ నమూనా - అనేవాటికి సమాన ప్రాముఖ్యత యివ్వబడుతుంది. ఇది హాయిగా, స్వంతంగా నేర్చుకోవడానికి, నియత విధానంలోను మరియు ప్రత్యామ్నాయ విధానంలోను నేర్చుకోవడంలో తనకై తాను నిర్దేశించు కున్న పద్ధతిలో అనుభవాలు పొందడానిని సులభతరం చేస్తుంది. భారత జాతీయ భాష లన్నింటిలోను నమూనా పాఠ్యపుస్తకాలు, క్రియాపుస్తకాలు (work books) ఉపాధ్యాయ కరదీపికలు, బహుమాధ్యమ సామగ్రి, కోశీకృత (capsulated) పునశ్చరణ సామగ్రి - లను పెంపొందించి స్వీకరించాలి. లేదా అనుగుణంగా మలుచుకోవాలి. ఇది తలిదండ్రులకు, వ్యవస్థాపకులకు, సముదాయానికి సహాయకారిగావుంటుంది. అన్ని స్థాయిలలోను కార్యవిధానాలలో సౌలభ్యముండాలి. భౌతిక మరియు ఇతర ఆకరాలను సముదాయం నుంచిగానీ, గ్రామీణ మరియు పట్టణ పరిసరాల నుంచిగానీ ఐచ్ఛికంగా గ్రహించవచ్చు. ఒక ఉత్తమ పాఠ్యాంశ వికాస సాధనకు ఒక బలమైన పరిశోధనా ప్రాతిపదిక అవసరం. NCERT, SCERT మరియు అలాంటివే ఇతర సంస్థలు వ్యష్టిగాను, సమిష్టిగానూ చేసిన పరిశోధనలను ఉత్తేజపరచి సంరక్షించాలి. వాటి ఫలితాలను ప్రచారం చేయాలి. సంస్థలలో వృత్తి శిక్షణ ప్రకటన ఆధారంగా గుణపక్షపాత ధోరణిని అవలంబించి సామర్థ్య నిర్మాణం చేయాలి.

క్రొత్త పాఠ్యాంశచట్రం నుంచి శిక్షక సేవాపూర్వక పాఠ్యాంశం క్రొత్త ఆలోచనలను, చర్చాంశాలను ఏర్పరచాలి. దీనితో పాటు బోధనాంశం మరియు విధానాల సమన్వయం పాఠ్యాంశ వికాసానికి సంబంధించిన యోగ్యవర్గాలు పెంపొందించ బడాల్సిన అవసరముంది. సరణి క్రమం (cascade) మరియు దూర సమాలోచన (Teleconference) విధానాల ఆధారంగా సేవలో వుండేవారి శిక్షణను పునరావృతం చేస్తూ దానిని మరింత బలపరచాలి. ఈ పాఠ్యాంశాన్ని అమలుపరచటంలో ప్రధానోపాధ్యాయులు, ప్రధానాధ్యాపకులు ముఖ్యపాత్ర వహిస్తున్నందున అలాంటి అధికారులకు మరియు నిర్వాహకులను తగిన బోధనా యంత్రాంగం ద్వారా బాధ్యత వహించడానికి, ప్రభావితం చేయడానికి హామీ ఇస్తుంది.

ప్రాథమిక మరియు మాధ్యమిక శిక్షణ స్థాయిలలో శిక్షక పునశ్చరణ పనిలో వున్న అన్ని సంస్థలు పాఠ్యాంశ వికాసానికి దాని వ్యవహారాలకు, మూల్యాంకనాలకు సంబంధించి పెద్ద ఎత్తున అన్ని విషయాల్లోనూ జోక్యం చేసుకోవాలి.

DIET ద్వారా జిల్లా లోని విద్యాంసుల ప్రోత్సాహాన్ని బ్లాక్ మరియు సమూహ స్థాయిలలో ఇంకా బాగా పొందవచ్చు. గుణాత్మక అభివృద్ధిలో భాగం పంచుకోవడానికి శిక్షక శిక్షణా సంస్థల జాలరచన (Net Working) ను ఏర్పాటు చేయవలసిన అవసరంవుంది. శిక్షక శిక్షణా కార్యక్రమాలు సేవాపూర్వక, సేవానిరత, ఆజీవశిక్షణ మరియు ఔద్యోగిక కార్యక్రమ వికాసానికి అవసరమైన కొనసాగింపు కార్యక్రమాల నేర్పాటు చేయాలి. శిక్షణాసంస్థలకు ఉత్తేజం, ప్రాతినిధ్యం యివ్వడం ద్వారా వారి సామర్థ్యాలు మెరుగు పడతాయి.

సమాచార మరియు ప్రసార సాంకేతికత (Information and communication technologies) లను పాఠశాల శిక్షణకు సమన్వయించే విషయాన్ని గురించి నిశితంగా పరిగణించాలి. శిక్షకులు, శిక్షణార్థులు పాఠ్యాంశ వికాసానికి తోడ్పడేవారు, మూల్యాంకకులు, మరియు ఇతరులు తమపాత్రను పునర్నిర్వచించుకుని సమాచార మరియు ప్రసార సాంకేతిక పరిజ్ఞానం (ICT) యొక్క సమృద్ధ పరిసరాలను మరియు సామర్థ్యపు పెంపుదలను శిక్షణార్థికి ఉపయోగపడేలా చేయాలి.

దేశ మరియు రాష్ట్ర స్థాయిలోని సంస్థలు, ఉద్యోగరంగాలు మరియు ఉద్యమ సంస్థలమధ్య సమీప సమన్వయం వుంటే వృత్తి విద్యా శిక్షణ బలపడుతుంది. వాటినడుమ పరిపూర్ణమైన సంపర్కాన్ని స్థాపించాల్సిన అవసరం వుంది. పరిశోధనలు, సర్వేలు, ప్రయోగాలు వృత్తి విద్యా శిక్షణలో ఉత్తమ ప్రమాణాలను అదనంగా చేరుస్తాయి. ఉత్తమ శిక్షకులను తయారు చేయడం, నియమించడం ద్వారా ఉత్తమ వృత్తి విద్యా శిక్షణ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చు. దీనికి సౌలభ్యాల అన్వేషణ ద్వారా ఆవశ్యక పాఠ్యాంశం ద్వారా సాముదాయిక సహాయాన్ని పొంది నిర్ణీతమైన మెలకువలు, లక్ష్యాలు పెంపొందించుకొని తగిన శిక్షణా సామగ్రిని ఉపయోగించడం అవసరం. పుట్టుకొస్తున్న ఉద్యోగ మరియు ఉద్యమ సంబంధ క్షేత్రాలలో సరియైన పరిజ్ఞానం కూడా అవసరం. పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ఔద్యోగిక క్షేత్రాల, వృత్తి మార్గాల మరియు సామర్థ్యాలకు సంబంధించి తగిన సమాచారాన్ని మాధ్యమిక పాఠశాలలు ఇస్తాయి. ఉన్నత మాధ్యమిక స్థాయిలో ఔద్యోగిక శిక్షణ నిచ్చే అన్ని సంస్థలు ఔద్యోగిక పూర్వశిక్షణ నిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాలి. సారళ్యం, అనుగుణ్యం మరియు సామర్థ్యం ఆధారంగా వృత్తి విద్యా కోర్సులను సమర్పిస్తూ బ్లాక్ స్థాయి శిక్షణాసంస్థలు బహుముఖ పాత్ర నిర్వహిస్తాయి. వివిధ నిర్దేశిత వర్గాల అవసరాలను తీర్చడానికి పొరుగున వున్న సంస్థలకు సంపన్మూల సహాయాన్ని అందించడానికి ఇవి తోడ్పడతాయి.

విలువలపెంపు అనేదానికి తప్పని సరిగా ప్రాధాన్యత నివ్వాలి. ప్రతి శిక్షకుడూ విలువలను బోధించే శిక్షకుడిగా వుంటూ, చేపట్టే ప్రతిపని, అంశం మరియు ముఖాముఖిలను విలువల దృష్టితో పరీక్షించటం, పెంపొందించటం మరియు నియమించటం ద్వారా న్యాయబద్ధమైన కార్యరూపాన్ని సాధించడానికి తగిన ప్రాతిపదిక ఏర్పడుతుంది. విద్యార్థులు, శిక్షకులు, పాల్గొంటూ పాఠశాల లక్ష్యాలను మరియు ఏర్పరచుకున్న క్రమ శిక్షణలను విశదంగా చెప్పాలి. ప్రతిపాఠశాలలోనూ ఉదయపు సమావేశం విలువల బోధనకై కేంద్రీక రించాలి. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఆసక్తి కలిగించేవిగా వున్న ప్రవక్తల జీవితగాథలు, బోధనలు, వివిధ మతాలకు సంబంధించిన పవిత్ర గ్రంథాలలో వున్న కథలు, జ్ఞాన కోశాలలోని వాక్యాలు, ప్రపంచంలోని ప్రముఖమతాల బోధనలు, ధ్యానం - వీటిని విద్యార్థుల క్రమబద్ధ దినచర్యగా చేయవచ్చు. సామూహిక గాన కార్యక్రమాలు, రాష్ట్రీయ ఐక్యతా శిబిరాలు, NSS, NCC ఆటలు, పోటీలు, స్కౌట్ మరియు గైడ్స్, రెడ్‌క్రాస్‌లను తగిన రీతిలో పరిచయం చేయాలి. ముఖ్య ధార్మిక మరియు సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా సాంస్కృతికాంశాలు, నాటకాలు, చర్చా గోష్ఠులు మరియు సామూహిక ఉత్సవాలను ఏర్పాటు చేయాలి. విలువల విద్య యొక్క లక్ష్యం పరస్పర సహిష్ణత, సమన్వయాలు వున్న సమాజాన్ని స్థాపించడమనే దృష్టితో పరస్పర అవగాహనను కలిగించటం. జాగ్రత్తగా ఎంచుకున్న శిక్షకులపైన, సామగ్రిపైన అలాగే కల్పించుకునే పద్ధతులపైన ఇది ఎంతో ఆధారపడివుంది.

విద్యార్థి కేంద్రీకృత బోధన, సామాజిక విద్యార్జన, సహకార విద్యార్జన మరియు నిర్దిష్టవర్గ విద్యార్జన అనేవి నొక్కి చెప్ప బడుతున్న అంతర్గత పాఠశాలల్లో విశేష ఆవశ్యకతవున్న శిక్షణార్థులను ప్రధాన ధారలోకి తీసుకురావాలి. పాఠ్యాంశ నిర్మాతలు, శిక్షకులు, సూచనా సామగ్రి లేఖకులు, మూల్యాంకన నిపుణులు వారి స్థాయిలో తప్పని సరిగా చేపట్టే చర్య ఈ వ్యూహాల సత్ఫలితాలకు సహాయ పడుతుంది. ఔద్యోగిక మార్గదర్శనం మరియు సలహా సంప్రదింపులు అనేవి అదనంగా కేంద్రీకరించ బడాలి. అన్నిటి కంటె పూర్తిగా సన్నద్ధులైన కార్యకర్తల వల్ల ఈ ప్రయత్నం మరింత అర్థవంత మవుతుంది.

మూల్యాంకన పద్ధతులు అమలు జరగాలంటే జనంలో సంస్కరణల గురించి చైతన్యాన్ని కలిగించే వాతావరణాన్ని సృష్టించాలి. ఉద్దేశ్యిస్తున్న జనం యొక్క వివిధ విషయాలకు సంబంధించిన విస్తృత సామగ్రి, మూల్యాంకన పరికరాలు మరియు విధానాలు అన్నవి దీనికి చేయూత నివ్వాలి. శిక్షకుల నుంచి నిర్వాహకుల దాకా కార్యకర్తలందరూ సంపూర్ణ ఆధునికీకరణ పొంది అన్ని కోణాలనుంచి తప్పని సరి చేయూత పొందాలి.

I తరగతినుంచి XII తరగతి దాకా పాఠశాల మూల్యాంకనానికి సంబంధించిన తమ స్వంత ప్రణాళికలను పద్ధతులను ఏర్పరచుకోవాలి. పాఠశాల మండలులు దీనికి చేయూత నివ్వాలి. వాళ్లు ఏకరీతిలో వుండే మూల్యాంకన సామగ్రిని, ఉపకరణాలను ఏర్పరచి పాఠశాలలకు అందించవచ్చు. ఇదికాక, మండలులు - శిక్షకుల సామర్థ్య నిర్మాణానికి పునశ్చరణ కార్యక్రమాలను ఏర్పరచి పరిశోధనను చేపట్టి, ఫలితాలను ప్రకటించవచ్చు అవసరమైన సూచనా సామగ్రిని వినిమయాత్మక పద్ధతులను మూల్యాంకన విధానాలను పాఠశాలలు వృద్ధి పరచుకునే ప్రక్రియలో తమవంతు బాధ్యతగా రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలోని సంస్థలు సహాయమందివ్వాలి.

సేవాపూర్వ శిక్షక పాఠ్యాంశంలో మూల్యాంకనాన్ని తప్పనిసరిభాగంగా చేయాలి. సేవానిరత శిక్షకుల శిక్షణ కూడా మూల్యాంకనవు ప్రధానాంగం కావాలి.

NCERT , పాఠశాల విద్యామండలుల కౌన్సిలు (council of Boards of school education) మరియు ప్రతిపాదింపబడిన జాతీయ మూల్యాంకన సంస్థ తప్పని సరిగా నిర్ణయించుకున్న స్థాయిని సాధించడానికి విషయ సామగ్రిని పెంపొందించడానికి పరీక్షలు నిర్వహించడానికి, మూల్యాంకన పరిశోధనను నిర్వహించడానికి, విజయానికి సంబంధించిన సర్వేలు నిర్వహించడానికి, వాటి ఫలితాలను ప్రకటించడానికి తమను తాము అంకితం చేసుకోవాలి.

ఉన్నత మాధ్యమిక స్థాయిలో విద్యా మరియు ఔద్యోగిక విషయాలలో తగిన మార్గదర్శక సౌకర్యాన్ని కల్పించవలసిన అవసరం గురించి స్పష్టంగా నొక్కి చెప్ప బడింది.

పాఠశాల విద్యలో ఉన్నత గుణాన్ని పెంపొందించడానికి వివిధ స్థాయిలలో విభాగాలలోవల, విభాగాల మధ్య బలమైన లంకెవుండాలి. అంటే దేశ, రాష్ట్ర, జిల్లా మరియు ప్రాంతీయ స్థాయిలన్న మాట (గ్రామం /బ్లాక్ /నగరం). లక్ష్యాల గురించిన స్పష్టమైన నిర్వచనం, అన్ని స్థాయిలలోనూ బాధ్యత వహించే ప్రాతినిధ్యం ప్రస్తుతానికి అవసరం. వాటిమధ్య మరింత సమన్వయాన్ని సాధించడానికి రాష్ట్ర, జిల్లా మరియు స్థానిక స్థాయిలలో ప్రత్యేక దళాలను కూడా ఏర్పాటు చేయవచ్చు. లక్ష్యాలను సాధించడానికి ఈ దళాలకు 3 నుంచి 5 ఏళ్ల పరిమితినీ, చర్యతీసుకునే స్వయం ప్రతిపత్తినీ యివ్వాలి. ఇవి అంతర్నిర్మిత అవసరాలను విలువ కడతాయి. ఆకరాలను అభివృద్ధి పరచడానికి ఆలోచిస్తాయి. మధ్యవర్తిత్వం, పర్యవేక్షణ అనే విషయాలలో తగిన సూచనలను ఇస్తాయి. మార్పులను గురించి చెప్పడానికి, మూల్యాంకనం చేయడానికి ప్రభుత్వానికి సమాజానికి మధ్య ఒక లంకెగా వుంటాయి.

ప్రతి ఒక పాఠశాలలోనూ మరియు ప్రత్యామ్నాయ పాఠశాల కేంద్రాలలోను పరిణామ శీలమైన పాఠ్యాంశ అనుష్ఠానానికి అవసరమైన కనీస సదుపాయాల కల్పనకు సౌకర్యం ఏర్పచరచవలసిన అవసరం వుంది. పంచవర్ష ప్రణాళికలో హామి యిచ్చినట్లు దేశం GDP లో 6% విద్యకై పెట్టుబడిపెట్ట వలసి వుంది.

బోధన విద్యార్జనలకు అవసరమైన అత్యావశ్యక విషయాలను ప్రతిపాఠశాల కలిగి వుండాలి. ఇది తప్పనిసరి. తరగతి గదులు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యం, శిక్షణాసామగ్రి, శిక్షణా సాధనలు అనే వాటితో కూడిన పాఠశాల భవనం వుండాలి. కాలపరిమితికి లోబడిన వ్యూహాలతో ప్రభుత్వాన్నీ, సమాజాన్నీ ఇతర విద్యారంగ వ్యక్తులను కలుపుకుని వీటిని సాధించవచ్చు. అనవసరమైన ఆలస్యానికి తావివ్వక తగిన సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకం జరగాలి. బోధనా సమయం నిరాటంకంగా వుండాలి. శిక్షకులు శిక్షణను దెబ్బతీసే ఇతర కార్యకలాపాలకు పాల్పడరాదు. ప్రయోగశాలలు, గ్రంధాలయాలు, శిక్షణా సామగ్రి అనే అంశాలలో వనరుల తోడ్పాటు కేవలం ఉత్తమత్వానికే కాక సమానతకు కూడా అవసరం.

ప్రాథమికోన్నత స్థాయిలో మొదటి సంవత్సరం ఆరంభం నుంచి విషయాంశంలో శిక్షణ పొందిన శిక్షకులు అవసరం. ఉన్నత మాధ్యమిక స్థాయిలో శిక్షణా సంబంధ మరియు ఔద్యోగిక అనే రెండు ధారలకు అవసరమైన సరంజామాను కల్పించాలిపై. అన్నిటికంటే, శిక్షకులు, విద్యావంతులు, దక్షులు, నిష్ఠాపరులు అయిన ఉపాధ్యాయులు పాఠ్యాంశపు అమలును సఫలం చేయగలరు.